

ఆ వలంటీర్ల సేవలు భేష్..

ఎర్రగుంట్ల పట్టణంలోని 2వ వార్డు సచివాలయంలో రఘురాముడు, సురేష్‌బాబులు వలంటీర్లుగా పనిచేస్తున్నారు. వారి సేవలను చూసి స్థానికులు భేష్ అంటున్నారు. 2020లో సెప్టెంబర్ నెలలో ఎర్రగుంట్లలో భారీ వర్షాలు వచ్చాయి. ఆ సమయంలో సుందరయ్యకాలనీలో డ్రైనేజీ పూడికలతో నిండిపోయి రోడ్డుపైకి మురికినీరు వస్తుంది. అప్పుడు వలంటీర్లు రఘురాముడు, సురేష్‌బాబులు ఇద్దరు గడ్డపార చేత పట్టి కాలనీలో డ్రైనేజీలోకి దిగి పూడికలు తొలగించారు. కరోన సమాయంలో కూడా రోడ్డుపైన ఉన్న బిక్షగాళ్లకు సాయం అందించారు. -ఎర్రగుంట్ల


సుందరయ్యకాలనీలో డ్రైనేజీలోని పూడికలు తీస్తున్న వలంటీర్లు రఘురాముడు, సురేష్‌బాబులు (ఫైల్‌ఫొటో)

డ్రైనేజీ పూడికలు తొలగించి సమస్యను తొలగించారు



నాపేరు వెంకటసుబ్బమ్మ, మాది సుందరయ్యనగర్ కాలనీ. మా కాలనీలో నివాసం ఉండేవారందరు పేదలే. కాలనీలో ఉన్న డ్రైనేజీ వర్షం పడటంతో మురికి నీరు బయటివచ్చేది. అప్పుడు వలంటీర్లు రఘురాముడు, సురేష్ బాబులు వర్షంలోనే దిగి పూడికలు తొలగించి సమస్యను పరిష్కరించారు. అంతేకాక ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కూడా ప్రతిఒక్కరికి అందించారు.
– వెంకటసుబ్బమ్మ , సుందరయ్య నగర్‌కాలనీ, ఎర్రగుంట్ల

పథకాలు తెలియజేయడంలో భేష్

వీరపునాయునిపల్లె మండలంలోని పాయసంపల్లెలో వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న పద్మశ్రీ అందిస్తున్న సేవలు బేష్ అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం అమలు చేసినా వెంటనే ఆమె పరిధిలో ఉన్న 50 కుటుంబాలకు తెలియచేయడంలో ముందు వరుసలో ఉంటుంది. వారు ఏ పథకానికి అర్హులవుతారో గుర్తించడంతో దానికి సంబంధించిన ధృవపత్రాల కొరకు దరఖాస్తు చేసి వాటిని అందజేస్తోంది. సకాలంలో సంక్షేమ పథకాలు అందేల చూస్తుంది. ఆమె చేస్తున్న సేవలకు లబ్ధిదారులు సలాం అంటున్నారు.
-వీరపునాయునిపల్లె


వికలాంగునికి పింఛన్ అందజేస్తున్న ఎస్.పద్మశ్రీ

చెల్లిలా సేవలు



చాలా కాలంగా మంచంలోనే ఉన్నాను. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ తీసుకోవాలంటే మరొకరి సహాయం తీసుకోవాల్సి వచ్చేది. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో కష్టాలు తొలగాయి. ప్రతి నెలా 1వ తేదీ వలంటీర్ పద్మశ్రీ ఇంటి వద్దకు వచ్చి పింఛన్ అందిస్తోంది. ఆమె ఒక చెల్లిలా సేవలు అందిస్తోంది.
– వెంకటరమణ, పాయసంపల్లె

అంకిత భావంతో విధుల నిర్వహణ

ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు పీ మనోజ్. ఇతడు వల్లూరు గ్రామ సచివాలయం పరిధిలోని బాలుగారిపల్లె ఎస్సీ కాలనీలో గ్రామ వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రాజన్న అనే వ్యక్తి షుగర్ వ్యాధితో బాధపడుతూ కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సొంత ఖర్చులతో ఆసుపత్రికి వెళ్లి అతనికి పెన్షన్ డబ్బులు అందించాడు. గ్రామంలో మంచానికే పరిమితమైన వారిని సైతం ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతినెల 1వ తేదీ తెల్లవారు జామునే పెన్షన్ డబ్బులు అందిస్తూ అందరి మోములో ఆనందాన్ని నింపుతూ ఆనందిస్తున్నాడు. -వల్లూరు


రిమ్స్‌లో చికిత్స పొందుతున్న రాజన్నకు పెన్షన్ డబ్బులు అందిస్తున్న వలంటీర్ మనోజ్

ఆసుపత్రికి వచ్చి పెన్షన్ అందించాడు



నాపేరు రాజన్న. నాకు కొంత కాలంగా షుగర్ వున్నది. షుగర్ ఎక్కువ కావడంతో ఒక కాలు తీసివేశారు. కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మా వలంటీర్ మనోజ్ తన సొంత ఖర్చులతో ఆసుపత్రికి వచ్చి నాకు పెన్షన్ డబ్బులు అందించాడు. నేను ఊర్లో లేనందున పెన్షన్ డబ్బులు అందక ఇబ్బందులు పడే సమయంలో మనోజ్ ఆసుపత్రికి వచ్చి డబ్బులు అందించాడు. – రాజన్న , బాలుగారిపల్లె ఎస్సీ కాలనీ. వల్లూరు మండలం.

కరోనాకు భయపడకుండా..

ఈమె పేరు షేక్ మహబూబ్‌జాన్. ఈమె ప్రశాంతినగర్ సచివాలయంలో వలంటీర్‌గా పనిచేస్తోంది. ఈమె ప్రతినెలా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తోంది. గతంలో కరోనా వచ్చిన సమయంలో కూడా కరోనాను లెక్కచేయకుండా వృద్ధులకు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసింది. అవసరమైన వారికి వ్యాధులకు సంబంధించిన మందులను కూడా సరఫరా చేసింది. వలంటీర్ మహబూబ్ జాన్‌కు కరోనా సయంలో ఆరోగ్య పరిస్థితులు సరిగా లేకున్నా కూడా ఇంటింటికి వెళ్లి టాబ్లెట్స్‌ను ఇచ్చి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని తోడుగా నిలిచింది. – పులివెందుల


వృద్ధురాలికి పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీర్ మహబూబ్ జాన్

వలంటీర్ సేవలు మరువలేం..



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అందిస్తున్న పింఛన్ డబ్బులు ఇవ్వడంలో వలంటీర్ మహబూబ్‌జాన్ చేస్తున్న సేవలు మరువలేం. ఈనెల 1వ తేదీన తెల్లవారుజామునే ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు అందజేసింది. – పార్వతి(పింఛన్ లబ్ధిదారులు), పులివెందుల

రాష్ట్రంలో సంక్షేమ పథకాల వెల్లువ

ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి

వల్లూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాల వెల్లువ కొనసాగుతోందని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. వల్లూరు మండలంలోని పెద్దపుత్త గ్రామంలో శనివారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డి, చింత కొమ్మదిన్నె జడ్పీటీసీ నరేస్ రామాంజులురెడ్డి, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించారు. బుక్‌లెట్ల ద్వారా ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల లబ్ధినిగురించి వివరించారు. అర్హుత కలిగిన ప్రతి కుటుంబానికి కుల మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు శివకుమార్‌రెడ్డి, పోలు ఈశ్వర్ రెడ్డి, పోలు శేఖర్‌రెడ్డి, పుత్తా లోకేశ్వర్‌రెడ్డి, ఆర్‌వీ రాఘవరెడ్డి, కమలాపురం మున్సిలల్ కౌన్సిలర్ రాజోలు నిఖిల్‌రెడ్డి, పుత్తా నారాయణరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, లేబాక మునీంద్రారెడ్డి, సుబ్బిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తహసీల్దార్ శంకర్‌రావు, ఎంపీడీవో జుబేద, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, ఎంఈవో లిల్లెమ్మ, ఏవో సాయిజ్యోతి, ఏపీఎం శైలజ, ఏపీవో పార్థసారథి, ఏఈలు పవన్, ముజీబ్, దానియల్ జోసెఫ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పెద్దపుత్తలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి, రాజోలు వీరారెడ్డి

నేడు కొత్తచెరువు ఎత్తిపోతల పథకం ప్రారంభం

లింగాల : స్థానిక వనంబావి కొత్తచెరువు ఎత్తిపోతల పథకాన్ని ఆదివారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించనున్నారని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు తెలిపారు. నెలరోజుల క్రితం లింగాల కుడికాలువ ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాన్ని ఎంపీ ప్రారంభించారు. దీంతో లింగాల పాతచెరువు జలకళలాడుతోంది. పాతచెరువు గట్టున రూ.2.10 కోట్లతో మరో ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఎత్తిపోతల పథకాన్ని ఎంపీ ప్రారంభించి వనంబావి కొత్తచెరువుకు నీరు విడుదల చేయనున్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి 150 హెచ్‌పీ మోటార్లను రెండు అమర్చామని.. 1.30కి.మీ పొడవునా 400ఎం.ఎం డయాఫ్రం పైపులైన్ ఏర్పాటు చేయడం జరిగిందని.. 63.7 మీటర్ల ఎత్తుకు నీటిని పంపింగ్ చేయడం జరుగుతుందని.. రోజుకు 7.50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని ఇరిగేషన్ ఏఈ వాసుదేవారెడ్డి తెలిపారు. వనంబావి కొత్త చెరువుకు నీటిని నింపడంవల్ల లింగాల, పెద్ద కుడాల, అక్కులగారిపల్లె, తేర్నాంపల్లె, ఎర్రంరెడ్డిపల్లెల్లో భూగర్భజలాలు పెంపొందనున్నాయి.

మినరల్ వాటర్ ప్లాంటు ప్రారంభం


వాటర్ ప్లాంటును ప్రారంభించి పరిశీలిస్తున్న వైఎస్ మధురెడ్డి, తదితరులు

తొండూరు : మండల పరిధిలోని టి.తుమ్మలపల్లె గ్రామంలో శనివారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి నూతన మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాడా నిధుల కింద మినరల్ వాటర్ ప్లాంటును నిర్మించడం జరుగుతోందని.. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామసుబ్బారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ సురేష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజులరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, హరినాథరెడ్డి, ఓబుళరెడ్డి, గంగిరెడ్డి, దామోదర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏ సమస్యలైనా జగనన్న సురక్షతో పరిష్కారం

పులివెందుల టౌన్ : వార్డు సచివాలయ పరిధిలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని అంకాలమ్మపేట వార్డు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు మంచినీటి వృథాను అరికట్టాలని.. ఇష్టానుసారంగా రోడ్లపై నీటిని వదలడం సమంజసం కాదన్నారు. అనంతరం వారు 1223 పలు కుల, ఆదాయ, వివాహ, జనన తదితర 11 రకాల సర్టిఫికెట్లను లబ్ధిదారులకు ఉచితంగా అందించారు. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు లక్ష్మీభార్గవి, లక్ష్మీప్రసన్న, కొండలరావు, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, గృహ సారథుల ఇన్‌చార్జి చంద్రమౌళి, కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండలంలోని అలిరెడ్డిపల్లెలోని సచివాలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి సమక్షంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు వి.చంద్రశేఖరరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు వారి సమస్యల పరిష్కార పత్రాలు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీటీసీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, సర్పంచ నాగరాజు, ఉప సర్పంచ్ శివశంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగసుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్లు చంద్రశేఖరరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మండల పరిధిలోని పి.బొమ్మెపల్లిలో సర్పంచ్ రామనాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకట్రామిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎంపీడీ ఓ అరుంధతి, వ్యవసాయాధికారి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని పార్నపల్లెలోని సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం తహసీల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా ప్రజలకు అందించడం జరుగుతోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అర్హులకు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ మల్లికార్జున, ఎంపీడీఓ సురేంద్రనాథ్, డీటీ త్రిభువన్‌రెడ్డి, సర్పంచ్ సుబ్బయ్య, ఎంపీటీసీ నాగలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రారెడ్డి, ఉప సర్పంచ్ వెంగమనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాఘవయ్య, పుల్లా నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ భవనాలు ప్రారంభం

వీరపునాయునిపల్లె : మండలంలోని ఎన్.పాలగిరిలో రూ.96 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ భవనాలను ఆదివారం కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలు ప్రారంభిస్తారని మండల ఇంజనీర్ మల్లారెడ్డి తెలిపారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం, పాలకేంద్రాలను ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి పాల్గొంటారని సర్పంచులు, ఎంపీటీసీలు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నూర్‌బాషా దూదేకులకు షాదీ తోఫా శుభవార్త

పులివెందుల : రాష్ట్రంలోని నూర్‌బాష దూదేకులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపిందని రాష్ట్ర నూర్‌బాషా దూదేకుల కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆస్పరి ఫక్ృబీ శనివారం తెలిపారు. షాదీ తోఫా లక్ష రూపాయల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నూర్‌బాషా సంఘీయులకు షాదీ తోఫా అమలయ్యేలా మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ క్లారిఫికేషన్ క్లియరెన్స్ ఇస్తూ సంబంధిత వెబ్‌సైట్ నిర్వాహకులకు సూచనలు పంపిందని తెలిపారు. ఇకమీదట నూర్‌బాషా దూదేకుల సామాజిక వర్గానికి ఇతర ముస్లిం వర్గాలకు సమానంగా లక్ష రూపాయలు షాదీ తోఫా అమలవుతుందన్నారు. దీనికి సహకరించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఇతర అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

పులివెందుల రూరల్ :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూర్‌బాషా కులస్తులకు షాదీ తోఫా కింద లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఉభయ రాష్ట్రాల నూర్‌బాషా సంఘ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు రసూల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక దూదేకుల సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. షాదీ తోఫా డబ్బును పెంచినందుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

చెన్నూరు : ప్రతి విద్యార్థి తమ కలలను సాకారం చేసుకోవడానికి తమ భవిష్యత్‌ను ఉన్నత శిఖరాలకు చేరేందుకు ఇష్టపడి చదవాలని ఎన్‌ఆర్‌ఐ ఉపేంద్రకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కీర్తనరెడ్డి, చైతన్యకుమార్‌రెడ్డి, నిఖిల్‌సాయిలకు రూ.10వేలు, రూ.5వేలు, రూ.3వేల ప్రోత్సాహక నగదు బహుమతులను అందించారు.

'కలియుగ పట్టణం' పోస్టర్ విడుదల

కడప ఎడ్యుకేషన్ : నాని మూవీ వర్క్స్ అండ్ రామా క్రియేషన్స్ పతాకంపై విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్ హీరో హీరోయిన్లుగా రమాకాంత్‌రెడ్డి దర్శకత్వంలో కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్న కలియుగ పట్టణం సినిమా విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం అంజాద్‌బాష పేర్కొన్నారు. శనివారం కడప నగర శివార్లలోని కేఎస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కళాశాలలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష చేతుల మీదుగా ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ఈవెంట్‌కు డిప్యూటీ సీఎంతోపాటు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి, ఏపీ ఇండస్ట్రీస్ అడ్వైజర్ రాజోలి వీరారెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, ఆర్‌ఎల్‌టి గ్రూపు చైర్మన్ అమీర్‌బాబు, టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోవర్ధన్‌రెడ్డి, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చిన్నపురెడ్డి, నాగార్జున మోడల్ స్కూల్ చైర్మన్ శివశంకర్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష మాట్లాడుతూ నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండే సినిమాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని సూ చించారు. పోస్టర్ లాంచ్ చేసిన అనంతరం ఆయన ఆ చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.

నేటి నుంచి అందుబాటులోకి నగరవనం

పులివెందుల టౌన్ : పులివెందుల పట్టణంలోని నగర వనం(రాణితోపు), గరండాల్ రివర్ ఆదివారం నుంచి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నగర వనం, గరండాల్ రివర్ ప్రాంతాలలో వ్యాపారాలు నిర్వహించే దుకాణదారులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు హాజరై మాట్లాడుతూ నగరవనం ప్రవేశానికి రూ.20లు, బోటింగ్ షికారుకు రూ.50లు, వాకర్స్‌కు నెలకు రూ.400లుగా నిర్ణయించామన్నారు. అనంతరం గరండార్ రివర్ ఫ్రంట్, రాణితోపు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ పరిశీలించి ప్రజలకు కల్పించాల్సిన మౌలిక వసతులపై నిర్వాహకులతో చర్చించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం మండలం దొమ్మరనంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ట్రిపుల్‌ఐటీలోకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన కె.జస్మిత కల్పనాకిరణ్, కె.అశ్విని, కె.జస్మితసునీల్‌కిరణ్, కె.వెంకటేశ్‌లు నూజీవీడు ట్రిపుల్‌ఐటీకి ఆర్.గాయత్రి, పి.వి.పవన్‌కుమార్, సి. వెంకటేశ్, బి.తులసీకుమార్, బి.కమాల్‌బాషా, డి.నాగేంద్రలు ఆర్‌కే వ్యాలీ (ఇడుపులపాయ) ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో పూర్వ విద్యార్థి వి.జయంత్ జాతీయస్థాయిలో 1014వ ర్యాంక్‌తో పాటు ఢీల్లీ ఐఐటీకి ఎంపిక కావడం అలాగే ఎన్‌ఎంఎం పోటీ పరీక్షలలో 11 మంది విద్యార్థి, విద్యార్థునులు ఎంపిక కావడంతో పాటు అనేక పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటారని ఆయన తెలియజేశారు.

చెన్నూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సయ్యద్ అన్వర్ హుసేన్‌కు ఇడుపులపాయలోని ట్రిపుల్‌ఐటీలో సీటు వచ్చిందని ఉపాధ్యాయులు తెలిపారు.

అసైన్డ్ భూములపై హక్కులు కల్పించడం హర్షణీయం

కమలాపురం : రాష్ట్రంలో దళిత రైతులకు మేలు చేకూరే విధంగా అసైన్డ్ భూములపై హక్కులు కల్పిస్తూ మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అని నవ్యాంధ్ర మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొత్రపాటి సుధీర్ తెలిపారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎస్సీసెల్ ఆధ్వర్యంలో సీఎం వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యా ప్తంగా దళితులకు చెందిన 60వేల ఏకరాల అసైన్డ్ భూములపై సీఎం లబ్ధిదారులకు పూర్తి హక్కులు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అన్నారు. సీఎంకు దళితులంతా రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎన్ సీ పుల్లారెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి, దే వదానం, మస్తానయ్య, మర్రి సుబ్బన్న, చంటి, జెట్టి నగేష్ తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలను నిర్వహించాలి

వల్లూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తు న్న కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు ఎంతో ప్ర యోజనకరమని, 60 సంవత్సరాల వయసు గలిగిన ప్రతి ఒక్కరికీ ఈ పథకం కింద కంటి పరీక్షలను తప్పని సరిగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు తెలిపారు. వల్లూరు మండల పరిధిలోని కొప్పోలు గ్రామ సచివాలయంలో శనివారం జరిగిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి శుక్ల ఆపరేషన్‌లతో బాటు కంటి అద్దాలు అందజేశా రు. పిల్లల వ్యాధి నిరోధక టీకాల గురించి పలు సూ చనలు చేశారు. డ్రైడేను గురించి, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని వై ద్య సిబ్బందిని ఆదేశించారు. లెప్రసీ సర్వేను సక్రమంగా నిర్వహించాలని, స్పర్శలేని పొడలను గు ర్తించిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఫణీంద్ర, ఏఎమ్‌వో వెంకటరెడ్డి, సీహెచ్‌వోలు సునీ ల్, వేణుగోపాల్, ఎంపీహెచ్‌ఈవో ప్రసాద్, ఏఎన్‌ఎం సుధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేద్దాం

– మండల సమావేశంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్

చెన్నూరు : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడు నెలలకొకసారి ప్రజా సమస్యలపై మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తే అధికారులు కొంతమంది డుమ్మా కొట్టడం సరికాదన్నారు. గత సమావేశంలో సభ్యులు సమావేశం దృష్టికి ఏవైతే సమస్యలు తెచ్చారో వాటిని ఏమాత్రం పరిష్కరించారంటూ ఆయన అధికారులను ప్రశ్నించారు. కడప-కర్నూలు జాతీయ రహదారులకు చెన్నూరు కొత్త రోడ్డుపై ఇళ్లు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు ఇంతవరకు ఎటువంటి స్థలాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. అరుంధతి నగర్, గాంధీనగర్, కొత్త రోడ్డు, బెస్త కాలనీలలో డ్రైనేజీ సమస్య, సర్వీస్ రోడ్డు, కొత్త రోడ్డుపైన బస్‌సెల్టర్ సమస్యలపై ప్రతి సమావేశంలో చర్చించినప్పటికి సమస్యలు పరిష్కరించే నాథుడే లేకుండా పోయారని ఆయన నేషనల్ హైవే అధికారుల తీరుపై మండిపడ్డారు. మండవల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్ మాట్లాడుతూ 15 రోజులైనా ఇంకా శివాల్‌పల్లెలో రేషన్ బియ్యం సక్రమం పంపిణీ చేయలేదని అక్కడ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఏఓ ఎదేవి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో 30 శాతం వర్షపాతం నమోదైందని.. దీంతో రైతులు మినుములు, జొన్న, పెసర సాగు చేసుకోవాలని.. అలాగే అంతర పంటగా కంది పంటను పొలం గట్లపైన వేసుకోవడం ద్వారా మంచి ఫలితం ఉంటుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్‌బాబు, డైరెక్టర్ శ్రీలక్ష్మి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు తుంగా చంద్రశేఖర్‌యాదవ్, నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చల్లా వెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీలు నిరంజన్‌రెడ్డి, సాదక్‌అలీ, వెంకటసుబ్బమ్మ, పుష్పలత, ఉపసర్పంచ్ పుత్తా వేణుగోపాల్‌రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్